RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి162 పేజీలు 04 గురువారం27నవంబర్2025

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్..




**మన సాక్షి గొంతుక డెస్క్** బీసీలకు 42% రిజర్వేషన్లని చెప్పి అధికారంలోకి వచ్చి పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌లో బీసీల కోటా 17 శాతానికే పరిమితం చేసిన ద్రోహి రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. దేశంలో బలహీన వర్గాలకు ఇంతకంటే అన్యాయం ఎన్నడూ, మరే ప్రభుత్వమూ చేయలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలోని అన్ని వర్గాలతోపాటు బీసీలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. 'కాంగ్రెస్ 2023 నవంబర్ 10న కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పెట్టింది. అందులో బీసీలకు 42% రిజర్వేషన్లు అని పెట్టింది. విద్య, ఉద్యోగాల్లో, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో, రాజకీయ ప్రాతినిధ్యంలో 42% రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని ప్రకటించింది. ఆరు నెలల్లోనే ఇస్తామని నమ్మబలికి బీసీల ఓట్లు వేయించుకొని గెలిచింది. ఆరు నెలలు కాదు.. రెండేండ్లు గడుస్తున్నది. 42% రిజర్వేషన్లు అని, దేశంలోనే ఎవరూ చేయని విధంగా కులగణన చేశామని, దానికి రూ.160 కోట్లు ఖర్చు చేశామని గొప్పగా చెప్పుకుంటున్నది. ఇంతచేసి కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు. తీరా బీసీలకు 42 శాతమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 17 శాతమే ఇచ్చి ధోకా చేసింది' అని ధ్వజమెత్తారు.




## రాజ్యాంగ నిబంధనలు తెలియదు

**మన సాక్షి గొంతుక డెస్క్** దేశానికి ఏ సంక్షోభం వచ్చినా పరిష్కారం చూపగల జవాబు భారత రాజ్యాంగమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు.రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు ఉల్లంఘించిందని, ఇప్పుడు కూడా అదే చేస్తుందని విమర్శించారు. "రాహుల్ గాంధీ వంటి వారు చేతిలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరుగుతుంటారు. కానీ రాజ్యాంగంలోని ఆర్టికల్స్, చాప్టర్స్, నిబంధనలు ఆయనకు తెలియవు. గతంలో ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని హైకోర్టు నిర్ణయించిన ప్పటికీ, అన్యాయంగా ఎమర్జెన్సీ విధించి అనేకమందిని జైల్లో పెట్టారని గుర్తు చేశారు. యూపీఏ హయాంలోనూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిస్మిస్ చేసి రాజ్యాంగాన్ని అవహేళన చేశారని ఆరోపించారు.



## ఏడాదికి లక్ష మంది అగ్నివీర్‌లు


**మన సాక్షి గొంతుక డెస్క్** వచ్చే ఏడాది నుండి, ఏటా సుమారు 100,000 మంది అగ్నివీర్లను నియమించుకునే ప్రణాళికలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కొరత ఏర్పడకుండా కొత్త వారిని నియమించుకోవడం ముఖ్యం. ఎక్కువ మంది సైనికులు ఏకకాలంలో నాణ్యమైన శిక్షణ పొందగలిగేలా సైనిక శిక్షణా కేంద్రాల సామర్థ్యాన్ని కూడా పెంచుతున్నారు. ఓ సీనియర్ ఆర్మీ అధికారి మాట్లాడుతూ, వీలైనంత ఎక్కువ మంది అగ్నివీర్లను నియమిస్తామని చెప్పారు

## తెలంగాణ అభివృద్ధికిఒక మైలురాయి

**మన సాక్షి గొంతుక డెస్క్** నగరంలో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు – హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన పరిణామం" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.




## 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లు తొలగింపు



**మన సాక్షి గొంతుక డెస్క్** దేశవ్యాప్తంగా మరణించిన వ్యక్తులకు చెందిన 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను డియాక్టివేట్ చేసినట్లు యూఐడీఏఐ తెలిపింది

## వరాలు ఇవ్వడానికి నేను సీఎం కాదు

**మన సాక్షి గొంతుక డెస్క్** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీకు వరాలు ఇవ్వడానికి తాను ముఖ్యమంత్రి స్థానంలో లేనన్నారు. మీకు ఏది కావాలన్నా సీఎంను అడగాలన్నారు.మీకు ఇచ్చేంత బడ్జెట్ తన దగ్గర లేదన్నారు. ఉన్న డబ్బంతా పథకాలకు ఖర్చు చేసేస్తే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని అన్నారు.తానేదో తాత్కాలిక పరిష్కారంగా 20 కోట్లు ఇచ్చేసి, మీతో చప్పట్లు కొట్టించుకుని వెళ్ళిపోవడానికి రావడం లేదన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలన్నారు. కోనసీమ జిల్లాలో కొబ్బరి రైతాంగానికి సంబంధించి శాశ్వత పరిష్కారం వెతికే దిశలో ఇది తొలి సమావేశమన్నారు. ఓట్ల కోసమో, మీతో చప్పట్లు కొట్టించుకోవడానికో ఇక్కడికి రాలేదన్నారు. ఓడినా, గెలిచినా సమస్యలను పరిష్కరించాలనేది తన లక్ష్యమన్నారు.



# ప్రపంచానికే ప్రామాణికంగా నిలిచిన భారత రాజ్యాంగం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 26 హైదరాబాద్ భారత రాజ్యాంగం ప్రపంచానికే ప్రామాణికంగా నిలిచిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జే ఏ సి జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ కుమార్ అధ్యక్షుడు అవిరేండ్ల నాగేందర్ అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలోని టెస్లా స్కూల్ లో జరిగిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగాన్ని రచించేందుకు అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాలు పర్యటించి వారి జీవన స్థితి గతులను పర్యవేక్షించి అధ్యయనం చేసి భారత దేశ కాలమాన పరిస్థితుల ప్రకారం ఈ దేశంలో ఉన్న కులాలు మతాలు విభిన్న జాతుల సంరక్షణ మరియు తరతరాలుగా అణచివేతకు గురవుతున్న జాతుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తయారుచేసిన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఈరోజు ఎంతో గొప్ప సుదినం అని వారు అన్నారు. ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించాలని,, కేవలం ఉన్నత వర్గాలకు మాత్రమే కాదని రాజ్యాంగ ఫలాలు స్వాతంత్ర ఫలాలు నిమ్న జాతి వర్గాలకు కూడా అందాలని అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని నవ భారత నిర్మాణానికి రాజ్యాంగం ఎంతో ఉపయుక్త కరంగా నిలిచిందని ఈరోజు ప్రపంచంలోనే భారతదేశం అగ్ర దేశంగా మనగలిగేందుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ప్రధానమైన పునాది అని వారు అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్, సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్కే నాగులీీర తమ్మిశెట్టి రాజేష్ టెస్లా స్కూల్ ప్రిన్సిపల్ దాసరి సతీష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగంలో పొందుపరిచారు





**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** బోనకల్ మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ముందుగా నళిని శ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 లో భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కుడిన మన దేశానికి ఒక దృఢమైన ప్రజాస్వామ్య బద్ధమైన ఒక రాజ్యాంగం కావాలని నిర్ణయించడం జరిగింది. భారత రాజ్యాంగ డ్రాఫ్టన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం మరియు సమన్యాయం ప్రజలందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగంలో పొందుపరిచారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని అప్పగించారు.ఈ రోజునే రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.1950 జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాము.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని గొప్పతనాన్ని మనం స్మరించుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు,అధ్యాపకులు జోనాతాన్ బాబు,రాజేంద్ర కుమార్,లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్,రాజేంద్ర,ప్రియ కుమార్ రెడ్డి,ఏ యూఎం కృష్ణ,యు డి సీ మదర్ సాహెబ్,ఎల్ డి సి జశ్వంత్,రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ,ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మడివి హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం




**మన సాక్షి గొంతుక గోదావరిఖని** పట్టణంవిప్లవోద్యమాలను అణిచివేయడం ఎవరి తరం కాదు గోదావరిఖని( సిపిఐ ఎంఎల్.) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన సభ జరిగింది.మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు ఆదివాసీ నాయకుడు మడివి హిడ్మా ఇతర మావోయిస్టు నాయకులను నవంబర్ 18న మారెడ్ మిల్లి బూటకపు ఎన్ కౌంటర్లో చంపివేయడాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బూటకపై ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా నిరసన సభ జరిగింది. ఈ సభలో (సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు ఈసంపల్లి రాజేందర్, కోడిపుంజుల లక్ష్మి హాజరై మాట్లాడుతూ హిడ్మా కుటుంబ సభ్యులు,ఆదివాసీ పౌర, ప్రజా సంఘాలు,మావోయిస్టు పార్టీ విడుదల చేసి ప్రకటనలను చూస్తే నవంబర్ 15న మడివి హిడ్మాతో పాటు శంకర్, రాజే, చైతు, కమ్లూ, మల్లాల్, దేవేలను పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపినట్లుగా తెలియవస్తున్నదన్నారు. ఇది మడివి హిడ్మాతో జరిగిన మొదటి ఎన్ కౌంటర్ కాదు. గత 23 నెలలుగా కగార్ పేరుతో ఎన్కౌంటర్ హత్యాకాండను కొనసాగిస్తూ ఇప్పటి వరకు 84 ఎన్కౌంటర్లలో సుమారు 780 మందికి పైగా కేంద్ర ప్రభుత్వం హత్య చేసింది. మావోయిస్టు పార్టీ సాయుధ పోరాటం చేయడం అటు రాజ్యాంగపరంగా నేరమే కావచ్చు, ఆ నేరానికి కాల్చి చంపుతామని ప్రకటించి ఈ హత్యాకాండను కొనసాగించడమే పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని చర్చలతో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ ప్రభుత్వాలే ముహూర్తం లాగా మార్చి 31, 2026 తేదీని నిర్ణయించి హత్యాకాండను కొనసాగిస్తూ పోవడమనేదే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగుతుందనేది స్పష్టం. కార్పొరేట్ల కోసమే మావోయిస్టు ఉద్యమాన్ని ఆదివాసీలను రెండేళ్ళుగా మావన హననం చేస్తూ కార్పొరేట్లకు కోట్లాది విలువైన సహజ సంపదను అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు అటవీ ప్రాంతంలో రాజ్యాంగంలో హక్కులుగా పేర్కొన్నటువంటి 1996 పేసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 5వ షెడ్యూలు, 6వ షెడ్యూలు, గ్రామ సభ తీర్మాణాలు అమలు చేయకుండా ఆదివాసీ ఉద్యమాలు అణచివేస్తూ . అడవి నుండి వెళ్ళగొట్టడం కోసం. ఆరునెలల పసిపాప నుండి.వృద్ధుల వరకు. హింసిస్తూ. అత్యాచారాలు. హత్యలు కొనసాగిస్తూ రాజ్యాంగపు హక్కులను కూడా ప్రభుత్వాలు ఉల్లంఘిస్తే ఆదివాసీలు ఉద్యమించక ఏం చేయాలి. దానికి ప్రత్యక్ష ఉదాహరణే 2021 సిలింగేర్లో గ్రామ సభ ఆమోదం లేకుండానే సాయుధ మిలట్రీ క్యాంపులకు వ్యతికంగా ప్రారంభమైన ఆందోళన చాలా చోట్ల సుదీర్ఘ కాలం పాటు కొనసాగిస్తూ కార్పొరేట్ల కోసం భారత ప్రభుత్వము తన పిల్లల్ని తానే చంపుకుంటుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాటలను నిజం చేస్తున్నట్లుగా అనిపిస్తున్నది. మాడివి హిడ్మాతోపాటు నవంబర్ 18, 19, 2025 తేదీలలో జరిగిన రెండు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని అందులో పాల్గొన్న పోలీసు అధికారులపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని ఆపరేషన్ కగార్ను వెంటనే ఆపివేయాలని, దండకారణ్యంలో క్యాంపుల్లో ఉన్న లక్షలాది సాయుధ బలగాలను వెంటనే అడవి నుండి వెనుకకు రప్పించాలని, అమిత్ షా చేస్తున్న బహిరంగ ప్రకటనలను సుప్రీంకోర్టు సుమోటో గా స్వీకరించి బి.ఎన్.ఎస్ 103 అత్య నేరం కింద అరెస్టు చేసి విచారించి శిక్షించాలని మావోయిస్టులతో. కేంద్ర ప్రభుత్వం. వెంటనే శాంతి చర్చలు జరపాలని శాంతి భద్రతలను కాపాడాలని భారతదేశంలో అన్ని రంగాలను ప్రజలను ఆర్థిక సంక్షోభమునకు నెట్టివేసే విధానానికి వ్యతిరేకంగా. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో( సిపిఐ ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, పుల్లూరి నాగభూషణం, తూళ్ళ శంకర్ తీగుట్ల రాములు, కలువల రాయమల్లు, పెండ్యాల రమేష్, మార్త రాములు, కొట్టే తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# స్కూల్ లో తైక్వాండో సర్టిఫికెట్లు అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:** జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్షిప్ పోటీల్లో గెలుపొంది వివిధ పథకాలు సాధించిన విద్యార్థులకు బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలకు వ్యాయామం చాలా అవసరమని, ఆటలు శరీర దృఢత్వానికి , మానసిక ఉల్లాసనికి ఎంతగానో దోహదపడుతాయాని అన్నారు. విద్యార్థులను ఈ దిశగా తర్ఫీదు చేస్తున్న కోచ్ నాగిళ్ల రమేష్ ను కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జి ఉపాధ్యాయులు కడారి స్వామి, పిఈటీ బుషిపాక నరేష్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డిసిసి జిల్లా అధ్యక్షుడు నందన్నా కు శుభాకాంక్షలు

## తెలియజేసిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు

**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం డిసిసి అధ్యక్షునిగా ఎన్నికై తొలిసారిగా గొల్లపెల్లికి వచ్చిన గాజంగి నందన్నను మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసాపురం రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి డిసిసి జిల్లా అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నేరెళ్ల రాజిరెడ్డి బుర్ర ఆంజనేయులు గౌడ్ గాజంగి రాజేశ్వరి సత్తన్న చిట్యాల గంగజమున నక్క మీనాక్షి గంగయ్య రాంప్రసాద్ ఎల్లంకి పద్మ రమేష్ అంకుష్ సుస్మిత్ రాపల్లి రవీందర్ వెంగారాపురం రవీందర్ పెద్ది సాంబయ్య బొంకూర్ విజయ్ దట్నూరు శ్రీనివాస్ చందోలి పరశురాములు ఆత్మకూరు స్వామి సునంద తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుక

**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రపంచ మేథావీ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారత రాజ్యాంగ నిర్మాత బాబసాహబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అధ్యక్షతన వ్రాసిన రాజ్యాంగం 26 నవంబర్1949 న మన భారత రాజ్యాంగం ఆమోదం పొందిన దినోత్సవం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి కచ్చు కొమురయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ మన భారత పౌరులందరికీ కుల మత భేదం లేకుండ భారత దేశమును సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసినా మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.
అనంతరం గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ మనకుసామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా సమాన హక్కులు, స్త్రీ లకు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని పొందిన రోజుఈ కార్యక్రమం లో పుర ప్రముఖులు నర్సాపురం రవీందర్, తాడూరి సత్యనారాయణ,ఆవుల సత్యం,చౌటపల్లి తిరుపతి కలకోట సత్యం,భోజనపు శ్రీనివాస్,సిరికొండ తిరుపతి,చెవులమాద్ది,సంతోష్ చెవులమద్ది రమేష్, తాడూరి వంశీకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విద్యా సంస్థలలో రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డ్ గ్రహీత, రచయిత, తీగల శ్రీనివాస్ రావు ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే రాజ్యాంగం ప్రతి భారతీయుడి జీవితంలో భాగమై ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగ విలువలను చిన్న వయస్సులోనే అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.రాజ్యాంగం దేశానికి పునాది, ప్రజల హక్కులకు రక్షణ కవచం, సమానత్వానికి మూలాధారం అని పేర్కొన్న ఆయన ,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులు ప్రజాస్వామ్య పరిరక్షకులుగా ఎదగాలంటే ప్రాథమిక పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేయడం అత్యవసరం అని అన్నారు.ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలు క్షీణిస్తున్న సందర్భంలో, అపోహలు పెరుగుతున్న తరుణంలో యువతకు రాజ్యాంగం బోధన అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులలో విజ్ఞానం, నీతి, పౌర బాధ్యతాభావం పెరగాలంటే రాజ్యాంగంలోని పీఠిక, మౌలిక హక్కులు, మౌలిక కర్తవ్యాలు, దిశానిర్దేశక సూత్రాలను బోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అంతేకాదువిద్యా వ్యవస్థలో రాజ్యాంగాన్ని చేర్చడం వల్ల విద్యార్థుల్లో సమానత్వం, సామరస్యం, శాంతి, బంధుత్వం వంటి విలువలు పెరుగుతాయని, దేశ నిర్మాణంలో వారు సక్రియ పాత్ర పోషిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగాన్ని చదువుతున్న కొత్త తరం సామాజిక న్యాయంపై మరింత చైతన్యంతో పనిచేస్తుందని కూడా వివరించారు.రాజ్యాంగ దినోత్సవం రోజున ప్రతి విద్యాసంస్థలో రాజ్యాంగ పఠనం నిర్వహించాలని, వార్షిక కార్యక్రమాలలో రాజ్యాంగ అవగాహనను ప్రధాన అంశంగా చేయాలని ఆయన సూచించారు.విద్యాశాఖ ముందుకు వచ్చి ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి రాజ్యాంగంపై ప్రత్యేక సిలబస్ రూపొందించి అన్ని విద్యాసంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం కేవలం ప్రభుత్వ అధికారులకో, న్యాయవాదులకో, రాజకీయ నాయకులకో మాత్రమే సంబంధం ఉన్న గ్రంథం కాదనిబీ దేశంలోని ప్రతి పౌరుడు అర్థం చేసుకోవాల్సిన జీవన పాఠ్యగ్రంథమని తీగల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు భారత రాజ్యాంగం మన దేశ గొప్ప సంపద. యువత దానిని చదవాలి, అర్థం చేసుకోవాలి, గౌరవించాలి. రాజ్యాంగ బోధనే భారత భవిష్యత్తుకు నిజమైన పెట్టుబడి" అని ఆయన పునరుద్ఘాటించారు.

# నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 26 హైదరాబాద్ జూబ్లీహిల్స్ నుంచి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన వల్లాల నవీన్ యాదవ్ బుధవారం శాసన సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రస్తుతం గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభలో వల్లాల నవీన్ యాదవ్ చేత ప్రమాణం చేయించారు. సీఎం డిప్యూటీ సీఎం,మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చీప్ విప్ లు, కార్పొరేషన్ కమిషనర్లు ముఖ్య అతిథులుగా హాజరు కాగా, జూబ్లీహిల్స్ ఎనియోజవర్గానికి చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం శాసనసభ స్పీకర్ నిబంధనావళితోపాటు ప్రత్యేకంగా బ్యాగును అందించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన వల్లాల నవీన్ యాదవ్ ని రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,మంచిర్యాల జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఎమ్మెల్యేకు పూల బొకే అందించి శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మంచిర్యాల జిల్లా యూత్ ప్రెసిడెంట్ వెనంక శ్రీనువాస్,ఎంకే రాజేష్, నంబాల శ్రీనివాస్ యాదవ్, నాగర్జున నాయకులు తదితరులు నవీన్ యాదవ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# వైభవంగా గాయత్రి పరివార్ కలశ రథయాత్ర

**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండలం భీమ్ రాజ్ పల్లి, వెనుగుమట్ల,బొంకూర్,లోత్తునూర్,అబ్బాపురం,చిల్వాకోడూరు,గోవిందుపల్లి గ్రామంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన



కలశ రథ యాత్ర శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపెల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్ లో నవంబర్ 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో పాల్గొనాలనుకునేవారు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, గాయత్రి పరివార నిర్వాహకులు కొక్కుల శివరాజం, బిజెపి సీనియర్ నేత ఏలేటి లింగారెడ్డి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## రొండో ధపా సర్వే ఆధారంగా సీతారామ కాలువ

# నిర్మించాలి: సి.పి. యం.

సత్తుపల్లి నవంబర్ 26మన సాక్షి గొంతుక :రొండో ధపా సర్వే ఆధారంగా సీతారామ కాలువ నిర్మించాలి:సీపీఎం.పెద్ద రైతుల,స్వార్ధ పరుల నుండి పేద రైతులను కాపాడండి కలక్టర్ సాబ్"అదనపు కలక్టర్ పిన్ రెడ్డి కు వినతి,ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని గౌరార%శీ%,ఉప్పలచెలక గ్రామాలకు చెందిన పేద రైతుల సాగు భూముల మీదుగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ కాలువను రొండో ధపా సర్వే ప్రకారం నిర్మించాలని కోరుతూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి కు వినతిపత్రం ఇచ్చారు.రొండో ధపా సర్వే ప్రకారం నిర్మించకుండా ఉండే దానికి పెద్ద రైతులు కొందరు స్వార్ధ పూరితంగా వ్యవహరిస్తూ తమకు మిగిలిన పాతిక, అర ఎకరం సాగు భూములను లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారని శ్రీనివాసరెడ్డి ఎదుట బాధిత పేద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో:సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు,పెనుబల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు చిట్టి మోదుల కృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం, పార్ధసారదిపురం,గౌరవరం రైతులు రేగళ్ల సాంబయ్య, గుంజ దాసు,గుంజ వెంకటేశ్వర్లు,గౌర వెంకట్ నారాయణ,గుంజ ముత్తయ్య, గుంజ రాఘవలు,గౌర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు






మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్
బోనకల్ గ్రామ బీఆర్ఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి,ఆత్మీయ స్నేహితుడు తేల్లూరి రమేష్ విష్ణు కుమారి ల ముద్దుల కూతురు గౌతమి, సాయికుమార్ వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులకు తన ఆశీస్సులు అందించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్,గౌతమి %-% సాయికుమార్ దంపతులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు,ఈ జంట జీవితం సుఖ-సంతోషాలతో, సిరిసంపదలతో నిండిపోవాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోనకల్ సీనియర్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు,మంద హైమవతి,అంతోటి జయకుమారి,తోటపల్లి స్వామి,యార్లగడ్డ శ్రీనివాసరావు, అంతోటి వెంకటేశ్వర్లు,వేణు గోపాల్ మరియు ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు.



# ఉచిత చేప పిల్లల పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను మండలంలోని శామీర్పేట గ్రామంలో ఊర చెరువులో వదలడం జరిగింది.ఈ కుల పెద్దమనిషి చేర్యాల సత్యనారాయణ,కన్నె వెల్లి మనోహర్ బాబు,రామకృష్ణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నిమ్మల స్వామి ముదిరాజ్ మరియు సొసైటీ ఉపాధ్యక్షులు గువ్వల ఉప్పలయ్య,డైరెక్టర్లు సభ్యులు భాస్కర్,గువ్వల పోచయ్య,కొలిపాక మల్లేశం గుర్రాల రాజు మరియు మత్స్య పారిశ్రామిక మహిళా సొసైటీ కార్యదర్శి పిట్టల మమత,సభ్యులు గుర్రాల లత,గుర్రాల లలిత ఏదు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక గోదావరిఖని
పట్టణంఆర్.ఎఫ్.సి.ల్, ఫెర్టిలైజర్స్ సిటీలోని కలియుగ దైవమైనటువంటి హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రోజున సుబ్రహ్మణ్య స్వామి దివ్య కృప పొందే అరుదైన "సుబ్రహ్మణ్యేశ్వర షష్టి " సందర్భముగా ఆలయ అర్చకులు కర్నే అశోక్ శర్మ గారి మంత్రోచ్ఛనులతో శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశేషంగా సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది.అనంతరం విభూతి అలంకరణ, అయ్యప్ప స్వామి భక్తులచే భజన కార్యక్రమం, హారతి , తీర్థ ప్రసాద వితరణ చేయబడినది.అనంతరం బయ్యపు ప్రభంజన్ రెడ్డి - రమ దంపతులు, అయిందాల సందీప్ - సౌందర్య దంపతుల అన్నదాతల సహకారంతో మధ్యాహ్నం మహా అన్న ప్రసాదం (అన్నదానం) ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆడెపు రాజేష్, పొన్నం రాజన్న గౌడ్ పల్లె.శ్రీనివాస్ యాదవ్ నరసింహారావు, రమణ స్వామి, కనుక మెడల.ప్రణీత్ స్వామి మెరుగు.జంపాయ స్వామి సధాకర్ గౌడ్.గోవర్ధన్ రెడ్డి.మరియు గ్రామీణ ఊర్లలోని భక్తులు దాదాపుగా 250 మంది పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక

గురువారం27నవంబర్2025



## కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ కు శుభాకాంక్షలు

### తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:**కొమురవెల్లి దేవస్థానం నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ గా నియమితులైన గంగం నరసింహారెడ్డి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.త్వరలో జరగబోయే శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కళ్యాణం జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్మెట్ట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నునావత్ రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నవీన్ నాయక్, మరియు స్థానిక గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇరవై మూడోవ డివిజన్ లో సి. ఏం. ఆర్. ఎఫ్. చెక్కుల పంపిణి

**మన సాక్షి గొంతుక ప్రతినిదిగోదావరిఖని** పట్టణంగౌతమి నగర్.స్థానిక 23వ డివిజన్ లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను డివిజన్ ఇన్చార్జి బెంద్రం సునీత- రాజి రెడ్డి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆట యూనియన్ సభ్యులు విజయ్ డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్ కాజిపల్లి నాయకులు, కాంగ్రెస్ నాయకులు పెగడపల్లి లింగన్న కాంగ్రెస్ యూత్ నాయకులు కుమార్ సమక్షంలో బుధవారం గౌతమ్ నగర్ ఆటో స్టాండ్ లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ప్రగతి నగర్ కు సంబంధించిన రాజ్ కుమార్ కి 60 వేల రూపాయల చెక్కును, అలాగే కాజిపల్లి కి చెందిన అజయ్ కి 52,500 చెక్కును అందజేయడం జరిగింది. లబ్ధిదారులు రామగుండం ఎమ్మెల్యే కి డివిజన్ ఇంచార్జి బెంద్రం సునీత రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..



**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని యువత అన్ని వర్గాల ప్రజానీకం ముందుకు సాగాలని అంబేద్కర్ అన్ని వర్గాలకు యావత్తు భారతదేశంలోని ప్రజానీకానికి రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి సంక్షేమ ఫలాలు అందే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ అన్నారు. బుధవారం జగిత్యాల తాసిల్ చౌరస్తాలో 76వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడాతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొ ని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చుటకు కృషి చేయాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**మన సాక్షి గోంతుక న్యూస్// గండీడ్ ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో సోమవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాతనే దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయం లభించాయని, నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవడానికి రాజ్యాంగమే పునాది అని మాట్లాడిన నాయకులు తెలిపారు. రాజ్యాంగ రక్షణ ప్రతి భారత పౌరుడి బాధ్యతగా భావించి, దాని విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ముశ్రీఫ్ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల్ చెన్నయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, డప్పు కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు హస్నాబాద్ చంద్రయ్య, కర్ణాకర్ రెడ్డి, దోమ మైపాల్ రెడ్డి, బద్దుల వెంకటయ్య, బి. కిష్టయ్య, కొమ్ము మల్లయ్య, పసల మైబు, కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్గొన్న నాయకులు రాజ్యాంగ పఠనం నిర్వహించి, సామాజిక సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రజల్లో మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

### లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో జనగామ జిల్లా

## టైక్వాండో విద్యార్థులకు చోటు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన విజన్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ కిక్స్ చాలెంజ్ నిర్వహించడం జరిగింది.ఇందులో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.గతంలో నమోదైన రికార్డును బద్దలు కొట్టారు.గతంలో 7,86,000 కిక్స్ ఉన్న రికార్డుని బ్రేక్ చేసి కొత్తగా 8,56,400 కిక్స్ నమోదు చేసి ప్రపంచ రికార్డు సాధించారు.ముఖ్యఅతిథిగా 25 టైమ్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్ టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి పాల్గొని రికార్డు చేస్తున్న విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు.టైక్వాండో మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు జనగామలో ఇండివిజువల్ వరల్డ్ రికార్డ్స్ చాలా చేశాము.ఈసారి గ్రూప్ రికార్డు చేయడం జరిగింది.హైదరాబాద్ లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో మాకు అవకాశం కల్పించిన మాస్టర్ విట్టల్ కి ధన్యవాదాలు అని తెలియజేశారు.జనగామ కు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ పాల్గొని రికార్డులో పేరు నమోదు చేసుకున్నారు.పాల్గొన్నవారిలోమాస్టర్ ఎండి.అబ్బాస్,బానోతు రుద్ర,సిహెచ్ అనూష,మెరుగు క్రాంతి కుమార్,ఎండి.అబ్రార్ అన్సర్,బానోతు సంతోష్ కుమార్,మనహ ఉల్జియా, మహెక్ ఉల్జియ,ఫరహానా,కొప్పుల దేవాన్ష్,పంగ సుప్రియ, శ్రీయాంశ్ ,దామెర రోహిత్, విశ్వనాథ్ శివాని,గొల్ల ఉదయ్ కిరణ్,బాశెట్టి వైవిగ్న పాల్గొని రికార్డు చేసి వాళ్ళ యొక్క పేరు రికార్డును నమోదు చేసుకున్నారు.మాకు సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.




## టి.జి.ఎస్.ఆర్.టి.సి లాజిస్టిక్స్ వస్తువుల వేలం




**జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** జగిత్యాల టీజిఎస్ ఆర్టీసీలాజిస్టిక్స్ (కార్గో) కేంద్రంలో కొద్ది రోజులుగా వినియోగదారులు తీసుకువెళ్లని పెండింగ్ పార్సిళ్లను ఈనెల 28న శుక్రవారం రోజున బస్టాండ్ లోని కార్గో కేంద్రం వద్ద వేలం వేయనున్నట్లు ఈ అవకాశాన్ని ఉదయం 11 గంటలకు జరుగు వస్తువుల వేలంపాట ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కల్పన ఓ ప్రకటనలో తెలిపారు.



## పోటీ చేసే వ్యక్తి నిబంధనలకు లోబడి ఉండాలి

**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**

మధిర ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో మరియు ఎమ్మార్వో లా ఆధ్వర్యంలో ఎలక్షన్ నోటిఫికేషన్ పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో రాళ్ళబండి రాంబాబు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మధిర మండలంలో రేపటి నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.మధిర మండలంలో మొత్తం ఎనిమిది క్లస్టర్ల నుండి నామినేషన్లు స్వీకరించబడతాయని నామినేషన్ వేసే వ్యక్తులు స్వయానా నామినేషన్ దాఖలు చేయాలని ఏ ఇతరుల నుండి నామినేషన్లు స్వీకరించబడవు అని అన్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి నిబంధనలకు లోబడి కొత్త ఎకౌంటును ఓపెన్ చేసి ఆ అకౌంట్ డీటెయిల్స్ అఫిడవిట్ నామినేషన్ అప్లికేషన్ పూర్తిగా పూర్తి చేయాలి.సర్పంచి పోటీ చేసే జనరల్ కేటగిరీకి సంబంధించి 2000,ఎస్సీ, ఎస్టి,బీసీ 1000 రూపాయలు, వార్డు మెంబర్ కు పోటీ చేసేవారు జనరల్ కేటగిరి 500 ఎస్సీ ఎస్టీ బీసీ 250 రూపాయలు నామినేషన్ రోజే చెల్లించాలి అని అన్నారు.

### ఘనంగా 76వ భారత రాజ్యాంగ

## ఆమోద దినోత్సవం



**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 76వ "భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డా" బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి మాట్లాడుతూ సాధించిన స్వతంత్ర ఫలితాలు ప్రతి ఒక్కరుకు అందించే విధంగా అన్ని వర్గాలకు సామాజిక ఆర్థిక రాజకీయాలు అసమానతలు లేని విధంగా అభివృద్ధి చెందే దేశంగా ఆనాడు బాబా అంబేద్కర్ గారి కమిటీలో అనేక మంది మేధావులు అనుభవంతో రూపొందించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించిన దినంగా ఈరోజు దేశంలో పాటిస్తున్నాము. మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుంది.అలాంటి ప్రాముఖ్యత కల్గిన రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ జరుపుకోవాలని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ సీనియర్ నాయకులు బాలే శంకర్, దుమల రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బిరుదుల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె అనిల్ ,జిల్లా ప్రచార కార్యదర్శి సంగేపు ముత్తు, నాయకులు దుబ్బాక రమేష్,దుమల గంగాధర్, ఉప్పరపు రామస్వామి దుమల రమేష్,ఏనుగందుల మోహన్ తదితరులు పాల్గొన్నారు




## నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ

**మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం**సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా లో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికేఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, టి.రాజిరెడ్డి, వడ్డెపల్లి శంకర్ లు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రసంగించారు. ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం అర్జీ వన్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఐఎన్టీయుసి నాయకులు సదానందం, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, ఆరెపెల్లి రాజమొగిలి , టిబిజికెఎస్ నాయకులు చెలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవిందర్ రెడ్డి లతో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సింగరేణి కార్మికుడు మృతి



**మన సాక్షి గొంతుక న్యూస్ : రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరాగడి ఏరియాలో గల ఆర్..ఆర్..నగర్ లో నివసించేటువంటి చెరుకు కృష్ణమూర్తి %వా/శీ% మొండయ్య, వయసు 55 సంవత్సరాలు, కులం:- మున్నూరు కాపు అనే సింగరేణి కార్మికుడు కే కే -ఓ.సి.పి లో తన డ్యూటీ నిమిత్తం 25-11-2025 రోజున రాత్రి షిఫ్ట్ విధులకు హాజరైనాడు,అక్కడ తన ఎడమ చేతి నుంచి గుండె వరకు నొప్పి వచ్చినదని, డ్యూటీ ముగించుకున్న తర్వాత ఇంటికి వచ్చి మరునాడు 26-11-2025 రోజున ఆసుపత్రికి వెళ్దామనుకొని ఉదయం 08:00 గంటలకు స్నానం చేయడానికి బాత్రూం కి వెళ్లినాడని, అలా వెళ్లిన వ్యక్తి ఎంతసేపటికి రాకపోయేసరికి అతని భార్య చెరుకు సువర్ణ %ఔ/శీ% కృష్ణమూర్తి వయసు:-55 సంవత్సరాలు,కులం:- మున్నూరు కాపు బాత్రూం వద్దకు వెళ్లి బాత్రూం డోర్ తెరిచి చూడగా తన భర్త కింద పడి ఉండడం గమనించి వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా 108 అంబులెన్స్ రావడంతో అట్టి అంబులెన్స్ లో గవర్నమెంట్ హాస్పిటల్ మంచిర్యాలకు తీసుకొని వెళ్ళగా అక్కడి డాక్టర్లు పరిశీలించి అతను చనిపోయాడు అని నిర్ధారించినారనీ మృతుడి భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ. ఎస్సై..వెంకన్న తెలిపారు.

### మధిరలో పర్యటించిన మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి

## ఎంపీ రఘురాం రెడ్డి



**మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మధిరలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు.అనంతరం ఎస్సీ కాలనీ నందు పూర్ణకంటి విజయరాణి కుమారుడు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం యన్నం కోటేశ్వరరావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.పొంగులేటి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి దేవిశెట్టి రంగారావు, కటికల సీతారాంరెడ్డి వేమిరెడ్డి లక్ష్మారెడ్డి ఎర్రగుంట రమేష్ అమరవాది సత్యనారాయణరెడ్డి చావలి రామరాజు శీలం వీర వెంకటరెడ్డి మొగిలి అప్పారావు ఐలూరి జనార్దన్ రెడ్డి బానోతు రమణ బండి వెంకటేశ్వర్లు సోమా రవికాంత్ తమ్మిశెట్టి బాలకృష్ణ చిలకా సత్యం తదితరులు పాల్గొన్నారు.



## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో నేడు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేసిన ఈ చేప పిల్లల ద్వారా గ్రామాల చెరువుల్లో చేపల ఉత్పత్తి పెంపొందించడంతోపాటు మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదం కానుంది. ఈ కార్యక్రమంలో డిండి మత్స్య అభివృద్ధి అధికారి ఈసం మారయ్య, ఉద్యోగి సతీష్ పాల్గొని చేప పిల్లలను పంపిణీ చేశారు. అలాగే జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపల పెంపకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని తెలిపారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




## దీక్ష దివస్ ను విజయవంతం చేయాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన దీక్షదివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సహా జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను వంచించిన కాంగ్రెస్ ను భూస్థాపితం చేసి రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా కేసీఆర్ 29 నవంబర్ 2009లో ఆమరణ నిరాహారదీక్షకు దిగారని తెలిపారు. ఫలితంగా డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వచ్చిందని చెప్పారు. ఈ నెల 29న దీక్ష దివస్ ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పరిశుభ్రతపై అవగాహన సదస్సు

**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన సదస్సు జగిత్యాల నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ఆహార అలవాట్లు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మౌనిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన సదస్సులో మాట్లాడుతూ.. విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు పరిశుభ్రంగా ఉండడం, భోజనం తర్వాత పళ్ళు శుభ్రం చేసుకోవడం చాలా అవసరమని సూచించారు. మంచి ఆరోగ్యానికి చేతుల పరిశుభ్రత చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, జగిత్యాల వైద్య కళాశాల వైస్ ప్రిన్స్ పాల్ మధు వాణి, మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


### 15 వ పోలీస్ బెటాలియన్ లో ఘనంగా

## భారత రాజ్యాంగ దినోత్సవం.



**సత్తుపల్లి, నవంబర్ 26 మన సాక్షి :** బుధవారం నాడు15 వ పోలీస్ బెటాలియన్ బి.గంగారం సత్తుపల్లి మండలం నందు నవంబర్ 26 వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమాండెంట్ యన్. పెదబాబు భారత రాజ్యాంగ దినోత్సవం (ఇండియన్ కాన్స్టిట్యూషన్ డే) ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదితమైన రోజు అయిన నవంబర్ 26ను గుర్తుచేసుకుంటూ, రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, బాధ్యతలు, కర్తవ్యాలపై అవగాహన పెంపుతో దేశ భద్రత, శాంతి సమాధానాల పరిరక్షణలో పోలీసు విభాగం పాత్ర ఎంతో కీలకమైందని, ప్రతిఒక్క సిబ్బంది రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు-కర్తవ్యాలను గౌరవిస్తూ సేవ చేయాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ అంజయ్య ,మినిస్ట్రియల్ స్టాప్ ఆర్ ఐ లు , ఆర్ ఎస్ ఐ లు బెటాలియన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 26 హైదరాబాద్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో బాలానగర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ఒకరోజు దీక్ష జరిగింది. మొదట డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మనకు రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఆచరణ సాధ్యం కానటువంటి హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి వారు చేసిన ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ వాటిని సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఒకరోజు దీక్ష చేపట్టడం జరిగింది. అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి కుకట్ పల్లి బిజెపి పార్టీ ఇన్ ఛార్జ్ మాధవరం కాంతారావు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది.బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకొని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షకు జనసేన పార్టీ బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు జెన్నె సునీల్ పూర్తి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, నాయకులు జి.రమేష్ ,శివరంజని, పార్టీ ప్రధాన కార్యదర్శులు పాశం శ్రీనివాస్,ఎర్రోళ్ల మధు, ప్రదీప్ రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ రెడ్డి, దశరథ్ ,శ్రీశైలం బీజేవైఎం జిల్లా నాయకులు పద్మారావు, డివిజన్ కార్యదర్శి కన్నన్, బీజేవైఎం అధ్యక్షులు టింకు గౌడ్, మహిళా నాయకురాలు సంధ్య, రూప, సునీత, సుజాత,తేజస్వి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు బల్విందర్ సింగ్ ,యువ మోర్చా నాయకులు ఆశిష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
గురువారం27నవంబర్2025


# సింగరేణి. జి.ఎం కార్యాలయం ముందు ధర్నా




**సత్తుపల్లి నవంబర్ 26 మన సాక్షి న్యూస్:**కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దద్దరిల్లిన సత్తుపల్లి సింగరేణి. జి.ఎం కార్యాలయం ముందు ధర్నా, వినతిపత్రం ఇచ్చిన కార్మిక నేతలు.స్థానిక సత్తుపల్లి పట్టణంలో కార్మిక భద్రతా చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిన కేంద్ర నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ ఐక్య కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు.కార్మికుల హక్కులను రక్షించేందుకు రూపుదిద్దుకున్న అనేక కార్మిక చట్టాలను చెల్లాచెదురుగా చేసి , వాటిని నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటి అమలును వెంటనే రద్దు చేయాలని జే.ఏ.సి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ డిమాండ్ చేస్తూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా , రద్దు చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.సత్తుపల్లి కార్మిక నాయకులు మాట్లాడుతూ...కార్మికులను తక్కువ జీతాలతో, హక్కులు లేని వాతావరణంలో కట్టుబానిస కార్మికులుగా మార్చేందుకు కార్పొరేట్ ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వం 29 కార్మికుల భద్రత చట్టాలను మార్చిందని తీవ్రంగా విమర్శించారు. నాలుగు కోడ్స్‌లో ఉన్న మార్పులు కార్మిక భద్రత , జీతభత్యాలు , కార్మిక హక్కులు , యూనియన్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కీలకమైన కార్మిక వర్గాన్ని బలహీనపరచే ఈ నిర్ణయం వెంటనే రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , సిఐటియు ప్రతినిధి కార్తీక్ , ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , ఏఐటీయూసీ నాయకులు భరణి , నరసింహారావు , ప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మొదటి దండి వారం దొంగ మల్లన్నకు మొక్కులు

# చెల్లించుకున్న భక్తులు



**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండలం, మల్లన్నపేట గ్రామం లో బుధవారం జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయము (దొంగ మల్లన్న) జాతర లో భాగంగా దండి వారం సందర్భంగా సుమారు 18 వేల మంది భక్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ సేవా టికెట్ల ద్వారా రూ/- 84,860-00 ఆదాయం వచ్చినది. ఈ జాతరలో ఫౌండర్ ట్రస్టీ కొండూరి శంతయ్య, ఈవో ఎం. విక్రమ్, పూజారి రాజేందర్, జగిత్యాల డీఎస్పీ డి.రఘుచందర్ సీఐ ఎ.రామ్ నర్సింహా రెడ్డి,ఎస్సై యం.కృష్ణ సాగర్ రెడ్డి, పి.ఉదయ్ కుమార్ జి.మహేష్,జి. సతీష్ , పోలీస్ సిబ్బంది నీలం రవి, ఎంపీడీఓ రవీందర్ రావు, వైద్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది, విద్యుత్ శాఖ దేవాదాయ శాఖ సిబ్బంది: పెడివెల్లి నర్సయ్య, కె.రాజేందర్, జి.ఆది కేశవ్, జి.గంగాధర్ మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**తిరుమలాయపాలెం, నవంబర్ 26//మన సాక్షి గొంతుక న్యూస్//**ఖమ్మం నగరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన కళాకారిణి కొమ్ము రమాను ముఖ్య అతిథిగా ఆహ్వానించి కార్యక్రమ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు. హాజరైన నాయకులు, పెద్దలు, ప్రజలు, యువత, కళాభిమానులు రమాకు సన్మానం చేసి ఆమె ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో రమా తన కళా ప్రదర్శనతో అందర్నీ అలరించి ఆకట్టుకుంది. ఖమ్మం శివారు గ్రామంలో పుట్టి ఇంతటి కళను అభ్యసించి ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంటున్న రమ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి గొప్ప కళాకారిణిగా ఎదగాలని పెద్దలు ఆశీర్వదించారు. ఆమె నైపుణ్యం, నిబద్ధత, కృషి చూసి కళా గురువులు, నాయకులు రమా ప్రతిభ భారతదేశస్థాయి లో వెలుగొందాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అత్యంత ముఖ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. రాజ్యాంగం అందించే హక్కులు, కర్తవ్యాలపై యువతలో అవగాహన పెంపొందించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించి వారిని కృతజ్ఞతగా గుర్తు చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. అన్ని వర్గాల ప్రజల పాల్గొని రాజ్యాంగ దినోత్సవం వైభవంగా నిర్వహించి విజయవంతంగా ముగించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లను వార్డు

# మెంబర్లను గెలిపించుకోవాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:**గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు, వాడు మెంబర్లను, ఉపసర్పంచులను గెలిపించుకోవాలని, బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి నిధులతోనే మల్ రెడ్డి రంగారెడ్డి శిలాఫలకాలకు శంకుస్థాపన చేస్తున్నారని, అన్నారు. ఈనెల 26, 27 ,28 తేదీల లో అన్ని గ్రామాలలో గ్రామస్థాయి కమిటీ సమావేశాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, పిఎసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, సీనియర్ నాయకులు పరికిషన్ రెడ్డి, లిక్కి నర్సిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రామచంద్రయ్య, మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మాజీ సర్పంచులు, హబీబుద్దీన్, సుభాని, శంకర్ నాయక్, జగదీష్, సత్యపాల్, ఎంపిటిసిలు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నుండి టీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

## రాజకీయంలో చక్రం తిప్పిన మాజీ వైస్ ఎంపీపీ

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలం నక్క వాని గూడెం గ్రామపంచాయతీకి రిజర్వేషన్ బిసి రావడంతో టిఆర్ఎస్ పార్టీలోకి గ్రామ యువకులు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకున్నారు. బిజెపి పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు పోతుల వెంకటేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి పార్టీ మారడం జరిగిందని ,రానున్న ఎన్నికలలో నక్క వాని గూడెం గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిచి బీఆర్ఎస్ జెండా ఎగర వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీల చేరిన వారిలో కుంటిపల్లి శివ , చెరుకూరి క్రాంతి ,బొడిగె బాలరాజు, గుంటుపల్లి దుర్గేష్, పోతుల సిద్ధులు పయ్యావుల సాయి, పయ్యావుల రంజిత్, ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అరకుల నరసింహులు,కట్టెల స్వామి , ఏలూరి భాస్కర్ రెడ్డి, ఏలూరిరాజు రెడ్డి, జక్కుల, గుండని కృష్ణ, ఈదులకంటి కర్ణాకర్రెడ్డి, ఈదులకంటి విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:**యాచారం మండల పరిధిలోని నందివన పర్తి గ్రామంలో కంది కంటి ఆనంద్ నెలకొల్పిన హోల్ సేల్ , రిటైల్ ఎగ్ మార్కెట్ ని ప్రారంభ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ డా: రాజునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకొని స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు.గ్రామంలోని యువకులను ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్,సీనియర్లు పగిల్ల వెంకటేష్,గుండ్రపల్లి బుగ్గరాములు, అంజయ్య,కొంగరి బిక్షపతి,మూలిరాజు, బిక్షపతి, వెంకటేష్,మూలి రాకేష్,జెనిగే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జగిత్యాల జిల్లా నవంబర్ 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో బుధవారం ఉదయ్ కుమార్ ఎస్సై ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కళాబృందం వారు పోలీసు చట్టాలు, షీ టీం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, గాంజా నిర్మూలన, రోడ్డు ప్రమాదాల పైన అవగాహన, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, డయల్ 100, అనేక పోలీసు చట్టాల పైన పోలీస్ కళాబృందం చేత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీసు కళాబృందం అనేక చట్టాల పైన పాటలు పాడడం జరిగింది మరియు ఈ సందర్భంగా ఎస్సై ఉదయకుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్యపరిచినారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు , పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.